SAGE

**SOUTHERN ACTION ON GENETIC ENGINEERING**

***# 101, Kishan Residency, Street No 5, Hyderabad – 500 016***

*Ph: 040 27764577 / 27764722, ddshyderabad@gmail.com website: www.ddsindia.com*

**Convenor**

**P V Satheesh**
***Deccan Development Society***
Hyderabad
Ph: 040 27764577, 27764722
ddshyderabad@gmail.com

**Joint Convenors**

**Karnataka**

**Babu**
***ICRA***
Bangalore
Ph: 080 25283370,
icra@bgl.vsnl.net.in

**Tamil Nadu**

**Oswald Quintal**
***KUDUMBAM***
Trichy
Ph: 0431 2331879, 2331842
kudumbamtry@eth.net


మే 23, 2017

డాక్టర్ హర్షవర్ధన్ గారికి
పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల వ్యవహారాల శాఖ
భారత ప్రభుత్వం.
ఫోన్ నెం. 91 11 24695132/2469 5236/2469 5329 (ఫాక్స్)

గౌరవ మంత్రివర్యులు డాక్టర్ హర్షవర్ధన్ గారికి,

మొదట్లో పత్తి పంట పరిస్థితి … తర్వాత స్వర్ణ బియ్యం … అనంతరం ఆవ పంట … ఇప్పుడు జొన్నల వంతు వచ్చింది. జొన్న పంట ఇప్పుడు జన్యు మార్పిడి పేరుతో జరుగుతున్న కుట్రకు బలైపోతోంది.

దక్షిణ భారత జన్యు మార్పిడి వ్యతిరేక సంస్థ (సదరన్ యాక్షన్ ఆన్ జెనెటిక్ ఇంజినీరింగ్ – సేజ్) వ్యవసాయదారులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ పరిరక్షణ కార్యకర్తలు, పౌర సమాజంలోని వివిధ వర్గాలతో కూడిన ఈ స్వచ్ఛంద సంస్థ దాదాపు 15 సంవత్సరాక క్రితమే ఈ ప్రమాదం గురించి స్పష్టమైన హెచ్చరికలు చేసింది. వ్యవసాయ రంగంలో జన్యుపరమైన సంకర పంటల సాగుకు ఉన్న అవకాశాలను అంచనా వేసే దురుద్దేశంతో చేసిన ప్రయోగమే బీటీ కాటన్ ప్రవేశం అని ఆనాడే సేజ్ గట్టిగా హెచ్చరించింది.

జన్యుపరమైన మార్పులతో సిద్ధం చేసిన విత్తనాల ప్రయోజనాలను పరీక్షించేందుకు అతి పెద్ద దేశమైన భారత్ ను అంతర్జాతీయ జన్యు మార్పిడి పరిశ్రమ ఎంపిక చేసుకుంది. ఇలాంటి జన్యుపరమైన విత్తనాల విషయంలో యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా దేశాల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురైన నేపథ్యంలో ఈ పరిశ్రమ కన్ను మన దేశంపై పడింది. ఆయా దేశాలలోని సామాన్య ప్రజానీకం నుంచి కూడా వ్యతిరేకత వచ్చింది. అందువల్లనే ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు జన్యుమార్పిడి చేసిన మొక్క జొన్న (మెయిజ్) ప్రవేశాన్ని ఆఫ్రికా అడ్డుకుంది. ఆ రకంగా ఆఫ్రికా తమ దేశపు పౌరుల రక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. దీంతో ఈ పరిశ్రమ మన దేశంపై కన్నేసింది.

అదే సమయంలో మన దేశంలోని ప్రతిష్టాత్మకమైన వ్యవసాయ రంగ పరిశోధనల సంస్థ – ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) – మరో రకపు జన్యుపరంగా మార్పు చేసిన జొన్న విత్తనాలను రూపొందించింది.

ఇది చాలా విచారించవలసిన అంశం. ఎందుకంటే నిరుపేద ప్రజానీకానికి జొన్నలు చాలా కీలకమైన ఆహారం. మెట్ట ప్రాంతాలలోని ప్రజల రోజువారీ ఆహారం జొన్నల వినియోగం సర్వసాధారణం. అంతేకాదు. వారికి సంపూర్ణమైన పోషక విలువలతో కూడిన ఆహారం జొన్నలు మాత్రమే. వందలాది సంవత్సరాలుగా వారి ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నది కూడా జొన్నలే. అంతేకాక, వారి పశు సంపదకు మేతను కూడా అందిస్తాయి. వందల సంవత్సరాలుగా ఇక్కడి మెట్ట ప్రాంతాలలోని రైతాంగం జీవవైవిధ్యంతో కూడిన సేద్యం చేస్తున్నారు. ఆఫ్రికాలో కూడా దాదాపు ఇదే రకమైన జీవన విధానం ఉంటుంది. ప్రాధమికమైన ఈ అంశాలను ఐఐఎంఆర్ పట్టించుకోకుండా జన్యుమార్పిడి పరుగులు తీసింది. జన జీవనంలో పెళ్లూనుకుపోయిన సేద్యపు వైవిధ్యాన్ని విస్మరించింది. ఇది చాలా విచారించాల్సిన విషయం. ఇందుకు అసలు కారణాలు ఏమిటో ఊహించలేనివి కావు.

మొట్టమొదటగా అమెరికా సెనేట్ అంతర్జాతీయ ఆహార భద్రత (వాస్తవానికి ఇది ప్రపంచవ్యాప్తంగా పేద ప్రజలలో ఆహారపరంగా అభద్రతకు కారణమవుతోంది.) చట్టం ప్రవేశపెట్టింది. ఈ చట్టమే ఐఐఎంఆర్ ను కూడా పక్కదారి పట్టించింది. అదే దారిలో ఢిల్లీ యూనివర్సిటీ కూడా అడుగులు వేసి, జన్యుపరంగా మార్పు చేసిన ఆవ విత్తనాల రూపకల్పనకు నడుం బిగించింది. ఈ రెండు సంస్థల ప్రయత్నాలను ఒకే నాణెంగా గుర్తించవచ్చు. వాస్తవం ఏమిటంటే - అంతర్జాతీయ ఆహార భద్రత చట్టం రూపుదిద్దుకోవడానికి పర్యావరణవేత్తలు చేపట్టిన పోరాటమే ప్రధానమైన కారణం. ఈ పోరాటానికి అనుకోని విధంగా భారత ప్రభుత్వం నుంచి కూడా పూర్తి మద్దతు లభించింది. బీటీ కాటన్ పై నిషేధం ప్రకటించింది. జన్యుమార్పిడి పరిశ్రమ భారత ప్రభుత్వం నుంచి ఈ రకమైన వ్యతిరేకతను ఊహించలేదు. దాంతో తన వ్యూహం మార్చుకుంది. విదేశాలు తయారు చేసే బదులు జన్యుపరమైన విత్తనాలను దేశీయ పరిశ్రమలే ఉత్పత్తి చేసినట్లయితే ఎలాంటి వ్యతిరేకతా ఎదురుకాదని అంచనా వేసింది. ఆ రకంగా దేశీయ ప్రజల మనో భావాలను ప్రభావితం చేయాలని నిర్ణయించుకుంది.

అమెరికా ప్రభుత్వం ఆహార భద్రత పేరుతో దక్షిణ ఆసియాలో, ముఖ్యంగా ఇండియాలో జన్యుమార్పిడి విత్తనాల అభివృద్ధికి 700 కోట్ల డాలర్లను కేటాయించింది. ఆ వ్యూహం ఫలితాలనే మనం ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిలెట్ రీసెర్చి, బెంగుళూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయం, మరి కొన్ని దేశీయ సంస్థలు ఈ ఎత్తులకు చిత్తయిపోయాయి.

ప్రస్తుత జొన్నల సమస్య విషయానికి వస్తే, వాటికి జన్యుమార్పిడి అవసరమే లేదు. జన్యు మార్పిడి చేయటం వల్ల ఏ విధంగా పంటలకు నష్టం కలుగుతుందని వారు చెబుతున్నారో అలాంటి చీడపీడలు జొన్న సాగులో వ్యాపించే అవకాశమే లేదు. జొన్న సాగులో ఎదురయ్యే కొన్ని రకాల చీడపీడలను రైతన్నలు జీవసంబంధమైన విధానాలనే అనుసరిస్తున్నారు. ప్రత్యేకించి అందుకోసం ఎలాంటి క్రిమిసంహారకాలను కానీ, విషపూరిత మందులను కానీ ఉపయోగించరు. తరతరాలుగా వారికీ విధానాలపై పూర్తి అవగాహన ఉంది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఈ రకమైన చీడపీడల వల్ల కలిగే నష్టం 5 శాతం కన్నా తక్కువే. అలాంటప్పుడు ఇక్కడ ఏదో

పెద్ద సమస్య ఎదురవుతున్నట్లుగా ఐఐఎంఆరం ఎందుకు జన్యుమార్పిడి కేసి పరుగులు తీసింది? బహుశా అంతర్జాతీయ జన్యు మార్పిడి పరిశ్రమ ఒత్తిడులే కారణం కావచ్చు. దాని విషపు కోరల్లో చిక్కుకుపోయి ఉండవచ్చు. లక్షలాది మందికి నిరు పేదలకు జొన్నలు ప్రధానమైన ఆహారం. పెద్ద మొత్తాలు ఖర్చు చేయలేని వారికి జొన్నలే పోషకాలు అందించే సంపూర్ణ ఆహారం. ఇలాంటి పరిస్థితులలో జన్యుపరమైన మార్పులు చేసిన జొన్నను ప్రవేశపెట్టినట్లయితే దాని దుష్ప్రభావాలు చాలా తీవ్రంగా ఉంటాయి.

వందల సంవత్సరాలుగా రైతన్నలు తమకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహారంగా జొన్నలను ఉపయోగించుకుంటూ తమ ఆరోగ్యాన్ని సురక్షితంగా కాపాడుకుంటున్నారు.

జన్యుమార్పిడి పంట ఉత్పత్తుల కారణంగా వచ్చే కొన్ని రకాలైన జబ్బులు  అటిజమ్ (మానసిక రుగ్మతలు), ఒబెసిటీ (స్థూలకాయం), డయాబిటిక్స్ (మధుమేహం) రక్తపోటు ఇతర గుండె సంబంధింత వ్యాధులు – వారిని వేధించడం లేదు. అమెరికా వంటి దేశంలో ఈ రకమైన వ్యాధులు విస్తృతంగా వ్యాపిస్తున్న విషయం మనకు తెలిసిందే.
జన్యుమార్పిడి కారణంగా ఎదురయ్యే మరో సమస్య – వ్యవసాయంలో తప్పనిసరిగా పాటించవలసిన జీవవైవిధ్యం దారుణంగా దెబ్బతింటుంది. మెట్ట ప్రాంతాలలో సాగు చేసే తమ పొలాల్లో పంట మార్పిడి విధానం అనుసరిస్తూ, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, ఇంతర పంటలు పండించుకుంటున్నారు. ఆ రకంగా జీవ వైవిధ్యాన్ని కాపాడుకుంటున్నారు. జన్యు మార్పిడికి అనుమతించినట్లయితే సుసంపన్నమైన ఆ జీవవైవిధ్యం దారుణంగా దెబ్బతింటుంది. మొక్క జొన్న ఒకప్పుడు మెక్సికోలో సమృద్ధిగా సాగయ్యేది. జన్యుమార్పు జరిగిన తర్వాత అక్కడ జీవవైవిధ్యం కనుమరుగైపోయింది.
వ్యవసాయంలో జీవవైవిధ్యం రైతన్నకు చాలా ఉపయోగకరం. అమెరికా లాంటి దేశాల్లోని కమతాలు కొన్ని వేల హెక్టార్ల విస్తీర్ణంతో ఉంటాయి. అలాంటి చోట్ల జీవవైవిధ్యం అంత ప్రధానమైన విషయం కాకపోవచ్చు. కానీ ఇక్కడ దాదాపు 70 శాతం మంది చిన్న, సన్నకారు రైతన్నలకు హెక్టారు కన్నా తక్కువ విస్తీర్ణంలోనే పంట పొలాలు ఉంటాయి. అలాంటి వారికి జన్యుమార్పిడి కారణంగా జీవవైవిధ్యం దెబ్బతింటే తీరని నష్టం తప్పదు. ఇదే విషయాన్ని జాతీయ జీవవైవిధ్య సంరక్షణ సంస్థ (నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ) చాలా సార్లు గుర్తుచేస్తూ హెచ్చరించింది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గుర్తించి, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు జన్యు సంస్కరణలను తిరస్కరించవలసి ఉంది.

ఆహార భద్రతకు, పర్యావరణానికి హాని కలిగించే జన్యు మార్పిడి ప్రభావం గురించి దాఖలైన ప్రజాప్రయోజన వాజ్యం విచారణ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం కోర్టుల దృష్టికి తీసుకువచ్చింది కూడా.

కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాశ మంత్రి శ్రీమతి హరసిమ్రాట్ కౌర్ చాలా స్పష్టంగా జన్యుమార్పిడి పంటలకు దేశంలో చోటు లేదని ప్రకటించారు. ఇదే రకమైన వైఖరిని కేంద్ర ప్రభుత్వం కూడా తీసుకుంటుందని ఆశిస్తున్నాము.

ఇటువంటి నిరుపయోగమైన, హానికరమైన పరిశోధనలు చేయకుండా ఐఐఎంఆర్ వంటి సంస్థలను కట్టడి చేయాలని కోరుతున్నాము.

దేశంలోకి జన్యుమార్పిడి ప్రవేశాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్న గట్టి నమ్మకంతో సేజ్ తరఫున ముందుగానే ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

అభినందనలతో,



పీ.వీ. సతీశ్,

డైరెక్టర్, డెక్కన్ డెవలప్ మెంట్ సొసైటీ, హైదరాబాద్

కన్వీనర్, దక్షిణ భారత జన్యుమార్పిడి వ్యతిరేక సంస్థ (సేజ్)

*Copy to*
*Sri Narendra Modi, **Prime Minister of India**, South Block, Raisina Hill, New Delhi, India; Fax: 01123016857, Email: narendramodi1234@gmail.com*

*Shri. Gyanesh Bharti, **Vice-Chair, GEAC** Mob:9868884001, Email:gyanesh.bharti@ias.nic.in*

*Dr. AmitaPrasad, **Chairperson, GEAC**. Email: asap.moefcc@gov.in*

*Smt. Madhumitha Biswas, **Member Secretary, GEAC,** Mob: 9868922996, Email: m.biswas60@gov.in*

*Smt. Renuka Chowdhury,* **Chairperson, The Parliamentary Standing Committee on Science and Technology, Environment and Forests**, *76, Lodi Estate, New Delhi, 011-24654849, chowdhury.renuka@sansad.nic.in*